నేటి దినపత్రిక
# సూర్య
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
బుధవారం 03 జనవరి 2024 పేజీలు 8

# జనసేన చూపు "వంటేరు" వైపు..!?

**- కావలిలో మారుతున్న రాజకీయ సమీకరణాలు**

**- సీట్లు సిగపట్లు.. టిడిపిలో గందరగోళం.. !!**

**నెల్లూరు, మేజర్ న్యూస్** ఎన్నిక సమీపిస్తున్న వేళ రాజకీయాలు రసవత్రంగా మారాయి. ఇప్పటివరకు అభ్యర్థుల వ్యవహారం ఒక కొలిక్కి రాకపోవడంతో వైకాపా, టిడిపి, జనసేన పార్టీలలో గందరగోళం నెలకొంది. ఆయా పార్టీలు అభ్యర్థులను ప్రకటించడంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. చివరి నిమిషం వరకు ఎవరికి టికెట్ దక్కుతుందో అర్థం కాక ఆయా పార్టీల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అధికార పార్టీ అధినాయకుడు సంచలన నిర్ణయాలకు శ్రీకారం చుట్టారు. వచ్చే ఎన్నికల్లో 60 నుండి 70 మంది అభ్యర్థులను మారుస్తున్నట్లు వెల్లడించారు. దీంతో టికెట్టు వస్తుందో రాదో.. అన్న ఆందోళనలో ఎమ్మెల్యేలు కొట్టుమిట్టాడుతున్నారు. పైకి మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తున్నప్పటికీ.. లో లోపల టికెట్ మాకే అంటూ.. ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చడం వల్ల అధికార పార్టీ లాభ పడుతుందో.. నష్టపోతుందో నన్న సందిగ్ధం నెలకొంది. వైకాపా పరిస్థితి ఇలా ఉంటే.. టిడిపి ,జనసేన పార్టీలు అభ్యర్థుల వ్యవహారంలో కఠినమైన నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. గ్యారంటీగా గెలిచే అవకాశాలు ఉంటేనే.. టికెట్ కేటాయిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి అభ్యర్థి ఎన్నిక చాలా విలువైనదిగా భావిస్తున్నారు. అందుకే అభ్యర్థుల కేటాయింపు లో ఎలాంటి రాజీ పడటం లేదన్న సమాచారం.



**- జనసేన చూపు"వంటేరు" వైపు..!!**

వచ్చే ఎన్నికల్లో కావలిలో పాగా వేయాలని టిడిపి భావిస్తోంది. ఇప్పటికే పలువురు నేతలను.. వారి బలాలను ఆ పార్టీ అధిష్టానం పరిశీలిస్తోంది. కావలి నుండి పోటీ చేసేందుకు ఆశావాహుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఇప్పటికే కావ్య కృష్ణారెడ్డి పేరు బలంగా వినిపిస్తున్న,, మాలేపాటి, పసుపులేటి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. వీరిలో కావ్య కృష్ణారెడ్డికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని జోరుగా ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉంటే జిల్లాలో ఒక్కచోట నుండైనా జనసేన పార్టీ అభ్యర్థిని నిలబెట్టాలని భావిస్తున్నట్లు సమాచారం.

కావలి నియోజకవర్గంలో అయితే సులువుగా విజయం సాధించవచ్చని జనసేన నాయకులు ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక్కడనుండి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ని జనసేన పార్టీ నుండి బరిలోకి దింపితే విజయం తథ్యమని జిల్లా నాయకులు భావిస్తున్నట్లు సమాచారం. దీంతో ఒంటేరుతో జనసేన నాయకులు రహస్య మంతనాలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే దీనిపై వంటేరు వేణుగోపాల్ రెడ్డి స్పందించ లేదని తెలుస్తోంది. మరి కొద్ది రోజుల్లో దీనిపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉందని జన సైన్యం పేర్కొంటుంది. మొత్తం మీద కావలి రాజకీయం రంజుగా మారింది.

## యాన్వాల్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ ను ప్రారంభించిన ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.





**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు శాంతికి చిహ్నం, శుభసూచికగా పావురాలు , త్రివర్ణ పతాకానికి గుర్తుగా బెలూన్ లను గాల్లోకి వదిలి, స్పోర్ట్స్ టార్చ్ ను వెలిగించి 3 రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్ ను లాంఛనంగా జిల్లా ఎస్పీ ప్రారంభించారు.క్రీడలలో పాల్గొనే 5 సబ్ డివిజన్లు, ఏ అర్, హెూం గార్డ్స్ , డి . పి.ఓ అధికారులు , సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యజీవితంలో క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలని, క్రీడలతో మానసిక ప్రశాంతతోపాటు చక్కటి ఆరోగ్యం చేకూరుతుందన్నారు.నిత్యం మనం చేసే విధులకు ఈ క్రీడా స్ఫూర్తి మానసిక ఉల్లాసం, ఆరోగ్యం, సంతోషం, ఉత్సాహం , ఆహ్లాదకరంగా గడిపేందుకు క్రీడలు చాలా దోహదం చేస్తాయన్నారు.గెలుపోటములు ముఖ్యం కాదు, క్రీడా స్ఫూర్తితో ఆడాలి. జయాపజయాలు అనేవి అనుకూల, ప్రతికూల పరిస్థితులతో ముడిపడి ఉన్నాయని, కానీ క్రీడా స్ఫూర్తితో మనం చివరి వరకు పోరాడాలి క్రీడలు ఒక ఆటవిడుపుగా ఉండాలి.సోదరభావంతో, ఆరోగ్యవంతమైన పోటీతత్వంతో వ్యవహరించి, సహృద్భావ వాతావరణంలో ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలన్నారు.పోలీస్ స్పోర్ట్స్ %ఁ% గేమ్స్ మీట్- మంగళవారం నాడు ఘనంగా నిర్వహించడం, అందరూ పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు .భాగస్వామ్యులు అవుతున్న ప్రతి ఒక్కరికి అభినందనలు

## నేను సిటీ నుండే పోటీ చేస్తున్న

**- ఎనీ డౌట్స్.. తేల్చి చెప్పిన ఎమ్మెల్యే అనిల్**



**నెల్లూరు మేజర్ న్యూస్** నెల్లూరు సిటీ నుండి నేనే పోటీ చేస్తున్నానని నగర ఎమ్మెల్యే పి అనిల్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రతిపక్షాల విమర్శలకు ఆయన ఘాటుగా స్పందించారు. మంగళవారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ తాను సిటీ నుండి పోటీ చేస్తున్న మాజీ మంత్రి తనపై పోటీకి సిద్ధమైన అంటూ సవాల్ విసిరారు. నెల్లూరు సిటీ నుండి నేనే పోటీ చేస్తున్న.. మనుక్రాంత్ రెడ్డి కాదని నారాయణ కు చెప్పే దమ్ముందా అని అనిల్ దెప్పి పొడిచారు ఇప్పటికే జనసేనతో ప్యాకేజీ కుదిరిందని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాలో మరో మారు క్లీన్ స్విప్ చేయబోతున్నట్లు అనిల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# నెల్లూరు కలెక్టరేట్ వద్ద రైతు ఆత్మహత్యాయత్నం

**ఘటనపై స్పందించిన కలెక్టర్ న్యాయం చేయాలని ఆదేశాలు**

. **నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** నెల్లూరు నగరంలోని జిల్లా కలెక్టరేట్ వద్ద కావలి మండలం మద్దూరు పాడు గ్రామానికి చెందిన రైతు వెంకటరామయ్య మంగళవారం ఉదయం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు... తనకు ఉన్న 1 ఎకరా 14 సెంట్ల పొలానికి సంబంధించి వేరే వారు



ఆక్రమించారని తనకు న్యాయం చేయాలని డీజిల్ తీసుకొని వచ్చి నెత్తిపై

మిగతా 2లో

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ సిటీ నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కమిషనర్ వికాస్ మర్మత్ మంగళవారం తనిఖీ చేశారు. స్థానిక మూలాపేటలోని ఈ.ఎస్.ఆర్.ఎమ్ పాఠశాల, సంస్కృత పాఠశాల, బాలికల పాఠశాల, సంతపేటలోని డి.ఎమ్.హెచ్.ఓ కార్యాలయం, మోడల్ హైస్కూలు, జాకీర్ హుస్సేన్ నగర్ మున్సిపల్ పాఠశాలతో పాటు ఇతర పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా జరిగేలా కేంద్రాలలో అన్ని వసతులను కల్పించాలని ఎన్నికల విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్ల ఏర్పాటు, బారికేడ్ల నిర్మాణం, మార్గ నిర్దేశక సూచికలు, విద్యుత్ సదుపాయం, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక వీల్ చైర్లు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా రక్షణ ఏర్పాట్లు, తదితర మౌలిక వసతులను అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసేలా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఏ.ఈ.ఆర్.ఓ లు, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్సై మనోజ్ కుమార్.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్** .రానున్న ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు ముందస్తు చర్యలుగా గూడూరు మండలంలోని పలు గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. మంగళవారం గూడూరు మండల పరిధిలోని వేములపాలెం,విందూరు రాములపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను ఎస్సై మనోజ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ అతి త్వరలో ఎన్నికలు రానున్న దృష్ట్యా జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గొడవలు కొట్లాటలు వంటి కష్టతరమైన, సాధారణం మైన పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయా లేవా అని పోలింగ్ కేంద్రాలకు కాంపౌండ్ వాల్ తో పాటు ర్యాంపుల వంటివి ఉన్నాయా లేవా అని పరిశీలించడంతోపాటు ఏ పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు వంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయా అనే వాటిపై పూర్తిగాపరిశీలించడం జరిగిందని ఆయన వివరించారు.

## ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ విద్యుత్ శాఖ ఏఈ,లైన్ మెన్



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా జలదంకి మండలం విద్యుత్ శాఖ ఏఈ,,లైన్ మెన్ పై ఏకకాలంలో ఏసీబీ అధికారులు దాడులు ఏసీబీ బృందానికి చిక్కిన విద్యుత్ శాఖ అధికారులు 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు...జలదంకి మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన దివి నరసింహారావు అనే రైతు గత ఎనిమిది నెలలుగా వ్యవసాయం కనెక్షన్ కోసం తిరుగుతుండగా రైతు దగ్గర ముప్పై వేలు డిమాండ్ చేసిన ఏఈ చంద్రశేఖర్, లైన్ మెన్ అశోక్ రెడ్డి దీంతో రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా పథకం ప్రకారం రైతు నరసింహారావు జలదంకి విద్యుత్ కేంద్రంలో ఏఈ,లైన్ మెన్ లకు ఇరవై వేల రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు...

## ఎస్సై అనూష ను కలిసిన ఎంపీపీ

**సీతారామపురం మేజర్ న్యూస్** సీతారామపురం ఎస్సై అనూష ని మంగ్లవారం ఆమె నివాసంలో ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి మండల కన్వీనర్ సుబ్బారెడ్డి మండల % కన్వీనర్ బాలినేని మాబయ్య అయ్యవారిపల్లి సర్పంచ్ దుగ్గ య్య లు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు విషయంలో న్యాయం గా బాధ్యతలు నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని ఎంపీపీ కోరారు. అందుకు ఎస్సై సానుకూలంగా స్పందించి అందరికీ న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు.



## యాన్వాల్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ ను ప్రారంభించిన ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.

తెలియజేశారు.క్రికెట్ ఆడి ఉత్తేజాన్ని నింపి, ఆల్ రౌండర్ ప్రదర్శన కనపరిచినారు.అందరూ ఇదే క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి రెట్టింపు ఉత్సాహంతో ఈ క్రీడల్లో పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ చూపాలన్నారు. 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, 4 %శ% 100 మీటర్స్ రిలే, ఫుట్ బాల్,బాస్కెట్ బాల్, వాలీబాల్, షాట్ పుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, హై జంప్, ట్రిపుల్ జంప్, కబడ్డీ, బ్యాడ్మింటన్, టెన్నిస్, టెన్నికాయిట్, క్యారమ్స్, క్రికెట్, టగ్ ఆఫ్ వార్ మొదలగు విభాగాల్లో పోటీలు నిర్వహణ జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్), అడిషనల్ ఎస్పీ (ఎ.ఆర్) , జిల్లాలోని అందరూ డి.యస్.పి. లు, సి.ఐ. లు, యస్.ఐ. సిబ్బంది పాల్గొన్నారు.

పోసుకొని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా చుట్టుపక్కల వారు అతన్ని రక్షించారు. నెల్లూరులో ఈ ఘటన సంచలంగా మారింది.

### ఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్

నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేసిన రైతు వెంకటరామయ్య సంఘటనపై జిల్లా కలెక్టర్ శ్రీ ఎం హరి నారాయణన్ స్పందించారు. జలదంకి మండలం మద్దూరుపాడు గ్రామానికి చెందిన రైతు వెంకటరామయ్య తన భూమిలోకి తనను కొంతమంది రానివ్వడం లేదని, మండల స్థాయి అధికారులకు చెప్పినప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందని, ఆవేదనతో నెల్లూరు కలెక్టరేట్లో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే రైతు వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలని డిఆర్ఓ లవన్న ను ఆదేశించారు. రైతు వద్దకు వెళ్లిన డిఆర్వో అతని సమస్యలు తెలుసుకుని, రైతు సమస్యపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జలదంకి తాసిల్దార్ ను ఆదేశించారు. కావలి ఆర్డిఓ, డిఎస్పీలతో మాట్లాడారు. రైతును భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్వో లవన్న ఆర్డీవోకు తెలిపారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం




**నెల్లూరు,మేజర్‌న్యూస్:**నగర పాలక సంస్థ పరిధిలో 2024 వ సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల లిస్ట్ డ్రాఫ్ట్ రోల్, రేషనలైజేషన్ వంటి అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., సమావేశాన్ని నిర్వహించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో కమిషనర్ అధ్యక్షతన ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు దేవీ కుమారి,శ్రీనివాసులు, మాధవి పాల్గొన్నారు.

### ఘనంగా ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ.



**ముత్తుకూరు, జనవరి 2 (మేజర్ న్యూస్)** ముత్తుకూరు మండల కేంద్రం విద్యాశాఖ కార్యాలయం ఆవరణంలో మంగళవారం ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. 2024 సంవత్సరం ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఆ శాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ వి కృష్ణారెడ్డి కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. మండల విద్యాశాఖ ఉన్నతాధికారులు మధుసూదన్, హేమ సుందర్ లు డైరీ ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా క్యాలెండర్, సిఎల్ బుక్స్ ,పౌచ్లు , ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు జ్యోతిష శిలువమని డాక్టర్ జి వి బి మురళీకృష్ణ కు ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని ఏపీటీఎఫ్ నిర్వహించింది. ఈ సన్మానం పట్ల అధికారులతో పాటు జ్యోతిష శిరోమణి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కోటేశ్వరరావు, మండల శాఖ అధ్యక్షులు శీనయ్య, జనరల్ సెక్రెటరీ నాగేశ్వరరావు, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

## 22వరోజుకుచేరిన అంగన్వాడీల సమ్మె



**కోవూరు మేజర్ న్యూస్.**కోవూరు అంగన్వాడీ ఆఫీసు ముందు 22 వ రోజు దీక్షలు జయప్రదం జరిగాయి. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక జిల్లాకమిటీ సభ్యులు గండవరపు విజయకుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు అక్క,చెల్లెమ్మలు అన్న ముఖ్యమంత్రి అంగన్వాడీల పోరాటలును కించపరిచే విదంగా ఆదేశాలు ఇస్తూ అధికారలో ఉన్నామని అహంకారం పెరిగిందని ఆరోపించారు. ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి పట్టువదలకుండా పండగరోజుల్లో , 22 రోజులగా సమ్మె జరగడం చరిత్రలోనే మిగిలిపోతున్నాడు, కుట్రలతో ఉద్యమాన్ని అనాచివేయాలని రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు మహిళలు పట్ల ప్రభుత్వం రోజులు గడుసున్న స్పందిచకపోవడం సిగ్గుచేటు,తమ న్యాయమైన డిమ్యాడ్ లు పై పరస్కారం ప్రభుత్వం చూపకుండా పోరాటాలు ఆగవు తెలుసుకోడం మంచితన్నారు. ప్రజాసంఘాలును కలుపుకొని ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఉద్యమం అణచాలని చూస్తే ప్రతిఘటించి తీరుతామని అన్నారు పై కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శేషయ్య, సుబ్బారావు,అప్రోజ్,అంగన్ వాడినాయకులు, విజయమ్మ,శేషమ్మ, సుభాషిణి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాల తనిఖీ

**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను మంళవారం ఈవోపీఆర్డీ మరియు సెక్టార్ అధికారి మల్లిఖార్జున తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన దుర్గంల్లెలోని53వ నెంబరు పోలింగ్ కేంద్రాన్ని తనిఖీచేసి మౌలిక వసతులైన విద్యుత్, తాగునీటి వసతిసౌకర్యాలను పరిసరాలను పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మౌలిక వసతులను గుర్తించి నివేదికను తహశీల్దారుకు అందిస్తామన్నారు. ఈయనవెంట బీఎల్వో వెంకట్, సిబ్బంది పురుషోత్తం ఉన్నారు.

# జగనన్న ఆరోగ్య మెడికల్ క్యాంప్ సందర్శన...



### అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ ....

### జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి...

### జిల్లా కలెక్టర్ యంహరి నారాయణన్...

**సంగం. మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగం మండలం, దువ్వూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును సందర్శించి, ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ సర్వే కౌంటర్, రిజిస్ట్రేషన్, కేస్ షీట్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్స్, ఓపి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేసుకునేందుకు వచ్చిన గ్రామస్తులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలోని ప్రజలు జిల్లా కేంద్రాలకు వచ్చి వైద్యం కోసం ఇబ్బంది పడుతున్నారనే సదుద్దేశంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యాన్ని చేరువ చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మెడికల్ క్యాంపులను ఏర్పాటుచేయడం జరుగుచున్నదని, ప్రజలు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సంధర్భంగా కలెక్టర్, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం దువ్వూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, ఆకస్మికంగా తనిఖీచేసి, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు తప్పని సరిగా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఐ.సి.డి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అంగన్వాడీ వర్కర్లు సమ్మె లో వున్నందున చిన్నపిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడంలో ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని ఐ.సి.డి.ఎస్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, ఐ.సి.డి.ఎస్. పిడి హేన సుజన, తహాశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ గోపి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

### సంగం పిహెచ్.సిలో 60 రకాల వైద్య పరీక్షలు..

### మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడంలో అసంతృప్తి..

### జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్...



**సంగం.మేజర్ న్యూస్.** జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్, సంగం మండలంలో విస్తృతంగా మంగళవారం పర్యటించారు. తొలుత సంగం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలోని వైద్య సేవ వార్డులను, పరీక్షల వార్డును, రక్త పరీక్షల విభాగాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబందిత రిజిస్టర్స్ ను పరిశీలించారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్, వైద్యులను ఆదేశించారు. ఈ సంధర్భంగా మరుగుదొడ్లను పరిశీలించి మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడంతో జిల్లా కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు పరిసరాలను కూడా శు భ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్, అధికారులనుఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, ఈ రోజు నుండి జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష 2 వ విడత కార్యక్రమాన్ని ప్రారంభించుకుంటున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గత అక్టోబర్ మాసంలో మొదటి విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని, ఆ కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ రోజు నుండి జిల్లాలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించుకొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా 17 జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు జరుగుచున్నవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు, అవసరమైన వైద్య సిబ్బందితో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, మందులు, వైద్య పరీక్షలను ప్రజలకు అందుబాటులోకి తీసురావడం జరిగిందన్నారు. సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 60 రకాలు వైద్య పరీక్షలు నివహించేలా ల్యాబ్ సదుపాయాన్ని కూడా మెరుగుపర్చడం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు కుటుంబ డాక్టర్ విధానం ద్వారా వైద్యం అందజేయడం జరుగుచున్నదన్నారు. కుటుంబ డాక్టర్ విధానం ద్వారా రక్తహీనత కలిగిన చిన్నారులు, మహిళలు, గర్భిణీ స్త్రీలపై, షుగర్ వ్యాధిగస్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, తాసిల్దార్ నాగరాజు, డాక్టర్ అశోక్, మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్యం అందాలి-డిపిఓ సుష్మిత రెడ్డి.



**ముత్తుకూరు జనవరి 2( మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మెరుగైన వైద్యం రోగులకు అందాలని జిల్లా డిపిఓ సుస్మితా రెడ్డి ఆదేశించారు. మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మల్లూరు గ్రామ సచివాలయం ఆవరణంలో జరిగింది. డిపిఓతో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు డి ఎం హెచ్ ఓ ఖాదర్ వల్లి ఈ శిబిరాన్ని సందర్శించారు. వైద్య సేవ లుకోసం వచ్చిన రోగులతో అధికారులు మాట్లాడారు. స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన ప్రియ ఉచిత వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు కూడా ఇవ్వడం జరిగింది. మండల ఎంపీపీ గండవరం సుగుణ, స్థానిక నాయకులతోపాటు ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్, గ్రామ సచివాలయం డిడిఓ మల్లికార్జున్ హాజరయ్యారు. గ్రామ వాలంటీర్లు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం వరకు జరిగిన ఈ వైద్య శిబిరంలో పలువురు ఉచితంగా వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు బూదురు బాలకృష్ణ, గ్రామ వాలంటీర్లు, గృహసారథులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యాన్ని కాపాడాలన్నదే జగనన్న లక్ష్యం

### ఆరోగ్య సురక్ష రెండవ విడత ప్రారంభం





**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమము మంగళవారం ఆత్మకూరు మండలంలోని చెర్లో ఎడవల్లి సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ మండల పరిషత్ అధ్యక్షులు– "ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయం" అని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో సచివాలయ పరిధిలో హెల్త్ క్లినిక్లు ఏర్పాటు చేయడం, ఏఎన్ఎం లను నియమించడం, 104 సేవలను విస్తరింప చేయడం మాత్రమే కాకుండా ఆరోగ్య సురక్ష ద్వారా ప్రత్యేక వైద్య బృందాన్ని గ్రామాలకు రప్పించి వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి చెందుతుందని ఆయన ప్రశంసించారు. ఎంపీడీవో పి. ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని గురించి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మెడికల్ సిబ్బంది ముందుగా అందరికీ తెలియజేసి, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కౌంటరు ఏర్పాటు చేసి నమోదు చేసుకున్న పేషెంట్లకు ముందుగానే బిపి ,షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి స్పెషలిస్ట్ డాక్టర్ల వద్దకు పంపించి వారు పరీక్షించిన తర్వాత మందులు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్స్ మరియు ఇతర హాస్పిటల్స్ కు రెఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ అనూష కుమారి , డాక్టర్.అరవింద్, డాక్టర్.షేక్ రేష్మ , ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్ ఎం. కోటేశ్వరరావు లు పేషెంట్లను పరీక్షించి వైద్య సేవలు అందించారు. ఈఓ ఆర్ డి, నాగులపాడు ,చెర్ల ఎడవల్లి సర్పంచులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు , ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతల పంపిణీ



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**జనవరి 22వ తేదీ అయోధ్యలో శ్రీరామ మందిరం అంగ,రంగ వైభవముగా ప్రారంభం అవుతున్న సందర్భముగా అయోధ్య నుంచి వచ్చిన పవిత్రమైన అక్షింతలను దేశంలోని ప్రతి ఇంటికి చేర్చే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆత్మకూరు లోని పంట వీధిలోని అన్ని ఇళ్లకు పంపిణీ చేశారు.పంట వీధిలోని శ్రీ కోదండ రామాలయం నుంచి ప్రారంభమై జైశ్రీరామ్ నినాదాలతో ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమానికి అన్ని ఇళ్ల నుంచి అపూర్వ ఆదరణతో భక్తిశ్రద్ధలతో వాటిని స్వీకరించారు ఈ కార్యక్రమం లో ఆత్మకూరు పురపాలక సంఘం 8 వార్డు కౌన్సిలర్ పుచ్చులపల్లి రాధిక 9వ వార్డు కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి 13 వవార్డు కౌన్సిలర్ అడ్వకేట్ తోకల తిరుపతమ్మ మరియు వీధిలోని పెద్దలు ,మహిళలు రామ భక్తులు పాల్గొన్నారు.రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమం దేవస్థానం పూజారి నాగరాజు స్వామి ఆధ్వర్యంలో జరిగినది.

# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఇరిగేషన్ శాఖ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నం నాగరాజు ఇరిగేషన్ ఈ ఈ ని కోరారు.ఆత్మకూరు పట్టణంలోనిబైపాస్ రోడ్డులోని 992 సర్వే నెంబర్ 1070 సర్వే నెంబర్ లో అక్రమ కట్టడాలు నిర్మించారని,ఈ సర్వే నెంబర్ లుడొంక పోరంబోకు వాగుపోరంబోకు పంట కాలవ ప్రభుత్వ స్థలమని ఇ ఇ వెంకటేశ్వర్లుకు వివరించారు.ఇక్కడ అరుంధతియపాలెంకిచెందిన 400 కుటుంబాలుకర్మ క్రతువులునిర్వహించుకునేవారని,అక్కడ గతంలోస్నానపు గదులు నిర్మిస్తామని కొందరు అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.కాని కొందరు భూకబ్జా దారులుఆక్రమణ చేసి అక్రమ కట్టడాలుచేపట్టారు గతంలో కొన్నిఅక్రమ కట్టడాలు తొలగించారని,ఈ అక్రమ కట్టడాలను ప్రభుత్వం వారు పరిశీలించివాటిని తొలగించాలనికోరుతూజికాంగ్రెస్ పార్టీబహుజన పార్టీ లుఇరిగేషన్ శాఖ అధికారులకుఅర్జీ సమర్పించారు.ఆత్మకూరు వెంకటేశ్వర్లుబహుజన పార్టీ పట్టణ అధ్యక్షులువన్నం నాగరాజు.రాంకి,భార్గవ్,ప్రకాష్,వేణు,సుబ్బమ్మ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల కోర్కెలు ఆమోదించేంతవరకు సమ్మె ఆగబోదు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** న్యాయమైన తమ కోర్కెలను ఆమోదించేంతవరకు తాము సమ్మెను ఆపేదిలేదని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె మంగళవారానికి 22వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రోజుకొకతరహాలో వినూత్నతరహా నిరసన తెలిపే అంగన్‌వాడీలుఆదివారం దున్నపోతుకు వినతిపత్రం అందజేయడం తెల్సిందే కాగా సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నిరసన తెలిపారు. మంగళవారం నినాదాలతో హోరెత్తించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు జిల్లానాయకులు, సిఐటియు మండల అధ్యక్షుడు ఏ.నాగయ్య, కౌలురైతుసంఘ జిల్లా నాయకుడు లక్ష్మీపతి, అంగన్‌వాడీ వర్కర్స్అండ్‌హెల్పర్స్‌యూనియన్ ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి పి.రాధ తదితరులు ప్రసంగించారు. ఈప్రభుత్వానికి అంగన్‌వాడీల ఘోష విన్పించడంలేదని, కన్పించడంలేదని, వారిపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా, కక్షసాధింపుగా వ్యవహరిస్తుందని, న్యాయమై వారి కోర్కెలను పెడచెవినపెడుతుందని విమర్శించారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించకుండా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. అంగన్‌వాడీల కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ,సిపిఎం, సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం తమకు కనీసవేతనాలు ఇవ్వాలని కోరుతుండగా ఏమాత్రం స్పందించకుండా మొద్దునిద్రలో ఉందని వారు విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి అంగన్‌వాడీల కోర్కెలు ఆమోదించాలని, కనీసవేతనాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను నిర్లక్ష్యం చేయడం విచారకరం

**-8వరోజుకు చేరిన నిరవధికసమ్మె**

**-ఒంటికాలిపై నిరసన**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులను నిర్లక్ష్యం చేయడం శోచనీయమని సిఐటియు, ఆసంఘ అనుబంధ మున్సిపల్ కార్మిక,ఉద్యోగసంఘం నాయకులు, వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డిలు విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించాలని, కనీసవేతనాలివ్వాలని పదేపదే అరిచిగీపెట్టినా ఆలకించనందున సమ్మె అనివార్యమైందన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక మరిచారని, ఏమాత్రం అమలుకునోచుకోలేదని, ఎన్నిదపాలు విన్నవించినా, ఆందోళనలకు దిగినా స్పందించనందున అనివార్యమై నిరవధిక సమ్మెకు తమ యూనియన్ అధిస్టానం నిర్ణయించిందని సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి జి.నాగేంద్ర, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజులు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా మంగళవారం వారు విధులకు హాజరుకాకుండా నిరవధిక సమ్మె చేస్తూ ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయంలో ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వారి సమ్మె మంగళవారానిక 8వరోజుకు చేరుకొని కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిపిఎం, మున్సిపల్ కార్మికసంఘ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని, సమానపనికిసమానవేతనం ఇస్తామని హామీ ఇవ్వగా ఈనాటికీ అమలుకు నోచుకోలేదన్నారు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న హామీ కూడా అమలుకునోచుకోలేదని వారు విమర్శించారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమంటూ తమ కుటుంబాల్లో సంక్షేమపథకాలు వర్తింపజేయడం లేదని ఆవేదనతో తెలిపారు. కరోనా సమయంలో కార్మికులు పలువురు మృతిచెందగా ఒక్కో కుటుంబానికి 10లక్షల రూపాయల ఆర్థికసాయమందిస్తామన్నారని, ఈనాటివరకు చెల్లించలేదని, కనీసవేతనాలివ్వనందున చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతుండగా పారిశుధ్యకార్మిలకు వేతనం 18వేలుగా పెంచారని, ఇతర విభాగాల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈపెంపు వర్తించేదిలేదన్నారని, కార్మికులపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున తమ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె అనివార్యమైందని నాగేంద్ర పేర్కొన్నారు. . ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌరవాధ్యక్షుడు రూబిన్, అధ్యక్షుడు ఎస్.డి.రిజ్వాన్, కోశాధికారి యు.గురవయ్య, ఎం.భాస్కర్, దేవరపాటి చిన్నబాబు, జి.శ్రీను, ఎం.కమలమ్మ, పి.ధనమ్మ,పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ మేట్‌లు, ఎఫ్‌ఏలకు శిక్షణాతరగతులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలంలోని జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం (ఎన్‌ఆర్‌యిజిఎస్) ఫీల్డ్‌అసిస్టెంట్లు, మేట్‌లకు మంగళవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పాల్గొని ప్రసంగిస్తూ గ్రామాల్లో ఉపాధిహామీ పథకంద్వారా కూలీలకు 100రోజులు పని కల్పించాలని, పారదర్శకంగా పనిచేయించాలని, సగటుకూలీ రోజకు 272రూపాయలు లభించేలా చేయించాలని సూచించారు. ఉపాధిహామీపథకం ఏపివో ఎం.శిరీషా మాట్లాడుతూ మేట్‌లు పనిచేస్తూ కూలీల్లో ఒకకూలీగా ఉంటూప్రతి కూలీకి కనీతవేతనం లభించేలా చూడాలన్నారు. మేట్ కనీసం 7వతరగతి ఉత్తీర్ణులై ఉండాలని18సంవత్సరాలనుండి 45సంవత్సరాలలోను వారై ఉండాలన్నారు. మేట్ నిర్ణయంలో తొలిప్రాధాన్యత మహిళలకు ఇవ్వాలన్నారు. తమ గ్రూపును సకాలంలో పనిప్రదేశాలకు తీసుకురావాలన్నారు. పనిప్రదేశంలో ఎన్‌ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు పంపాలని ఆమె సూచించారు. గ్రూపులలోని కూలీలందరికీ ఒక ఆర్థికసంవత్సరం 100రోజులు పనికల్పించాలని శిరీషా సూచించారు. జాబ్‌కార్డ్ అపరేషన్‌లో పూర్తిస్థాయిలో నింపాలని, పనిప్రదేశంలో తాగునీరు, ప్రథమచికిత్సఉండేలా చూడాలన్నారు. నియమావళిమేరకు పనులు చేయించాలని వారు సూచించారు.ఈకార్యక్రమంలో రీసోర్స్‌పర్సన్స్ ఇసి జానకి, టెక్నికల్ అసిస్టెంట్లు రవితేజ, వినోద్‌బాబు,ఎఫ్‌ఏలు,మేట్‌లు పాల్గొన్నారు.

# గూడూరు ఆర్డీవో నుకలిసిన జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్** గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ను మంగళవారం గూడూరు ఆర్డీవో కార్యాలయంలోవైకాపా నేత జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరు మహేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి ,ఎంపీటీసీ
లు నాయకులు కార్యకర్తలతో కలిసి పుష్పగుచ్చం అందజేసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. వారికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. గూడూరు నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి పనులను తుఫాన్ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలను
కాపాడినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. వారి వెంట ఎంపీటీసీలు బి వెంకట రెడ్డి జి మంజుల సురేష్ రెడ్డి ధనుంజయ రెడ్డిచల్లాతిరుపలయ్య
నన్నూరు రాజశేఖర్ మనుబోలు శివారెడ్డి పి చరణ్ కే చిరంజీవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పార్కును ప్రారంభించిన సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని 42వ డివిజన్ కోటమిట్ట అమీన్ నగర్ నందు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన మునిసిపల్ పార్కును నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూమన్సూర్ నగర్‌లో రూ.14 లక్షలతో నిర్మిస్తున్న డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు.రూ.10 లక్షలతో పార్కును ప్రారంభించడం జరిగిందని, అలాగే నగర నియోజకవర్గంలో చిన్న చిన్న పనులను కూడ పూర్తి చేస్తూ అభివృద్ధి చేస్తున్నామన్నారు. నేను నగరం నుంచే పోటీ చేస్తానని, నాకు దమ్ము, ధైర్యం అన్నీ వున్నాయని, మళ్ళీ నారాయణను ఓడించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి.ఖలీల్‌అహ్మద్, కార్పొరేటర్ షేక్ కరిముల్లా, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ అయోధ్యఅక్షింతలు పంపిణీ.

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.**గూడూరు రెండో పట్టణం నర్సింగరావుపేటలో బిజెపి అర్బన్ మండలాధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో అయోధ్యలో ఈనెల 22వ తేదీన జరగనున్నశ్రీరామవిగ్రహప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అయోధ్య నుంచి వ చ్చిన అక్షింతలను ఇంటిం టికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ కరపత్రం, అయోధ్య మందిరం ఫొటో, అక్షింతలు పంపిణీ చేశామన్నారు. ఈనెల 22వ తేదీన మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ లైవ్ లో చూడవచ్చు న్నారు. ఈ సందర్భంగా 22 వ తేదీన ప్రతి ఇంటిలో రాముని విగ్రహం ముందు శ్రీరామ జయరామ అంటూ జపం చేస్తూ దీపారాధన చేసి, అక్షింతలతో శ్రీరాముని ఆశీర్వాదం తీసుకోవా లని కోరినట్లు తెలిపారు. అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం జనవరి 5వ తేదీ వరకు దేశవ్యాప్తంగా జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో



ఆధ్యాత్మిక గురువు శ్రీ గురు గుహ గారు, శ్రీరామ భక్త బృందం కోటేశ్వరరావు, శ్యామ్ సుందర్ రాజు, సాయి, నరసింహులు, హైమావతి, సుమతి, రమాదేవి, ప్రమీల, రెడ్డమ్మ, వెంకటేశ్వరి తదితరలు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలు ఉపయోగించుకోండి స్టేట్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పద్మావతి.

**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం బోగోలు 3 సచివాలయ పరిధిలో హెూలీ ఫ్యామిలీ పాటశాలలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమాన్ని ఆకస్మికంగా రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పద్మావతి తనిఖీ చేసినారు.అక్కడ ఏర్పాటు చేసిన ప్రతి కౌంటర్ ను పరిశీలించారు.నిపుణులైన వైద్యులతోనూ మరియు వైద్య శిబిరంలో ఉన్న డాక్టర్లతోనూ మాట్లాడి ఎంతమంది ఓపి వచ్చారు.మరియు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలును పరిశీలించారు.ప్రజలకు అందిస్తున్న మందులను కూడా పరిశీలించారు.అన్ని విషయంలో పరిశీలించి సంతృప్తి చెందారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ప్రజలకు ఈ యొక్క ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరు ఈ యొక్క వైద్య సేవలు వినియోగించుకోవాలేని ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీవో



వెంకట సుబ్బారావు డిప్యూటీ డిఎంఎన్ హెచ్ ఓ బ్రిజిత కొవ్వూరు పల్లి డాక్టర్లు జిహారిక నిత్య సిడిపిఓ అంగన్వాడీ సూపర్వైజర్లు సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# రోగుల విషయంలో నిర్లక్ష్యం వహించ వద్దు

## ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి

**సీతారాంపురం మేజర్ న్యూస్** రోగుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా వారిపై ప్రత్యేక శ్రద్ద చూపి వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చూడాలని ఎంపీపి చింతం రెడ్డి పద్మావతి పేర్కొన్నారు. ఆమె మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది, ఆసుపత్రిలో రోగుల గురించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ఆసుపత్రిలో ఉన్న రోగులపై ప్రత్యేక శ్రద్ద వహించి వారికి కావలసిన మందులు, ఆహారం అందజేయాలన్నారు. నిధుల సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే సహాయం అందిస్తానని రోగులు ఎటువంటి ఇబ్బందులు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ప్రత్యేక వైద్యం అందించేందుకు తాను ఉదయగిరి వైఎస్‌ఆర్సిపి



సమన్వయకర్త మేక పాటి రాజగోపాల్ రెడ్డి, కలెక్టర్ హరి నారాయణ తో మాట్లాడి ఆస్పత్రిలో ఉన్న సమస్యలకు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో మండల వైఎస్సార్సీపి అధ్యక్షుడు చింతం రెడ్డి సుబ్బారెడ్డి, మండలం %యిఎం% కన్వీనర్ బాలినేని మాబాయ్యు, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, మండల వైఎస్‌ఆర్సిపి నాయకులు, తదితరులు,పాల్గొన్నారు

# వైయస్సార్ పెన్షన్ కానుకను పంపిణీ చేసిన మంత్రి కాకాణి .




**పొదలకూరు మేజర్ న్యూస్..** నూతనంగా మంజూరైన వైఎస్ఆర్ పెన్షన్ కానుకతో పాటు, మూడు వేల రూపాయలకు పెంచిన పెన్షన్ లను లబ్ధిదారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. పొదలకూరు ఎంపీడీవో కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 2000 రూపాయల పెన్షన్ ను విడతల వారీగా 3000 రూపాయలకు పెంచారని తెలిపారు. పెంచిన పెన్షన్ ను ఈ నెల తోపాటు ఇస్తామని, అలాగే కొత్త పెన్షన్ లు కూడా మంజూరు చేస్తున్నామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 2000 రూపాయల పెన్షన్ ను 2250 కు పెంచారని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు 1000 రూపాయలు పెన్షన్ ఇచ్చేవాడని ,తాను అధికారంలోకి వస్తే 2000 రూపాయలు పింఛన్ ఇస్తానని జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన వెంటనే ,చంద్రబాబు రెండు వేల రూపాయల కు పెంచారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేస్తారనే భయంతోనే చంద్రబాబు 2,000 పెన్షన్ చేశాడని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను చూసి చంద్రబాబు పెన్షన్ పెంచలేదని, ఓట్లు దండుకునేందుకు పెన్షన్ పెంచినట్లు పేర్కొన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఉంటే ఎంత మేర ఫించన్ పెంచాడో.. అంతమందికి పెన్షన్ ను కుదించేవాడని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి 2000 రూపాయలు పెన్షన్ గా ఇస్తానన్నాడు కాబట్టే చంద్రబాబు పెంచాడని,లేకుంటే ఒక్క రూపాయి కూడా పెంచేవాడు కాదని తెలిపారు. చంద్రబాబు తన హయాంలో 39 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చేవారని, అయితే జగన్ అధికారంలోకి వచ్చాక 66 లక్షల మందికి పెన్షన్ లు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, కాకాణి అభిమానులు పాల్గొన్నారు.

# రేషన్ డిస్ట్రిబ్యూషన్ వాహనం తనిఖీ..

### 10వ తేదీ నాటికి రైస్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ పూర్తి చేయాలి..

### జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మానాద్..



**సంగం. మేజర్ న్యూస్.** సంగం తిరుమన తిప్ప ఎస్టి కాలనీలో రేషన్ డిస్ట్రిబ్యూషన్ వాహనాన్ని జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్ మంగళవారం తనిఖీ చేసి రేషన్ పంపిణీ తీరుపై లబ్ధిదారులతో మాట్లాడారు. రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికుల సమ్మె నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు గర్భవతులు ఇబ్బందులు పడకుండా సచివాలయం సిబ్బందిచే కేంద్రాలను నడిపిస్తున్నామని తెలిపారు.పండుగ వస్తున్న నేపథ్యంలో ఈనెల 10వ తేదీ నాటికి రైస్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ 90% పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సివిల్ సప్లైస్ పనులను తహాసిల్దార్ కార్యాలయంలో ఉండే రెగ్యులర్ డిప్యూటీ తహాసిల్దారులకే అప్పగించడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీ ప్రక్రియ సజావుగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, డిప్యూటీ తహాసిల్దార్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యధిక పింఛన్ అందిస్తున్న వ్యక్తి సీఎం జగన్

## ఎంపీపి చింతం రెడ్డి పద్మావతి



**సీతారామపురం మేజర్ న్యూస్** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం జగన్ చేస్తోన్న మేలును వివరించాలని రేపు పింఛన్లు పంపిణీ కార్యక్రమంను అధికారులు, సచివాలయం సిబ్బంది,వాలింటర్స్,వైస్సార్ సీ పీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎంపీపి చింతం రెడ్డి పద్మావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లతో గెలిచి అన్యాయం చేశారని తెలిపారు . 14 ఏళ్లు పని చేసిన చంద్రబాబు టీడీపీ,బీసీల పార్టీ అంటాడు.. బీసీల పేరు చెప్పుకుని మోసం చేశాడు. మన ఓట్లతో గెలిచి మనల్ని మోసం చేశారు. మోసం చేసిన చంద్రబాబు లాంటి వ్యక్తి కావాలా? సామాజిక న్యాయం చేసిన సీఎం జగన్ కావాలా? అని పేర్కొన్నారు. చరిత్ర రాయాలంటే వైఎస్ కుటుంబానికే సాధ్యమౌవుతుంది. అందరు నా వాళ్ళ అని పిలిచే ఏకైక వ్యక్తి వైఎస్ జగన్. రానున్న ఎన్నికల్లో నక్కలు, కుక్కలు, పందులు ఏకమవుతున్నాయి. అయినా భయపడేది లేదు .. సింహం వైఎస్ జగన్ సింగిల్‌గా వస్తారు. 175 స్దానాల్లో వైఎస్సార్‌సీపీ గెలుస్తుంది అన్నారు.వైఎస్సార్ ఫ్యామీలిని నమ్మి మోసపోయిన వారు ఎవరు లేరని అన్నారు. చంద్రబాబును నమ్మి మోసపోయిన వారు ఎంతో మంది ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ తేడా చూసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు.ఇప్పుడు మన పిల్లలు ఐక్యరాజ్యసమితిలో మాట్లాడుతున్నారంటే ఇది సీఎం జగన్ పాలన ఘనతేనని కోనియాడారు. కార్యాలయాల చుట్టూ తిరగకుండా పథకాలు అందిస్తున్న వ్యక్తి జగన్ అని ఉద్ఘాటించారు.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు మంచి జరగాలని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు.ఈ నాలుగున్నరేళ్లలో బడుగు,బలహీన,మైనార్టీ వర్గాలకు జగనన్న వల్ల జరిగిన మేలును తలచుకోవల అన్నారు.ముఖ్యమంత్రి జగనన్న కష్టాలు చూశారని, నష్టాలు చూశారని, బాధలు చూశారని, అందుకే ఆయన ముఖ్యమంత్రి కాగానే...ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. అవి నేరుగా ప్రజలకు చేరేలా చేశారని కొనియాడారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో మన పేదల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. ఇప్పుడు దేశంలోని ఏ రాష్ట్రంలో ఇవ్వని అత్యధిక పింఛన్లు అవ్వాతాతలకు అందించబోతున్నారని పేర్కొన్నారు. ప్రేమించే మనసు, స్పందించే గుండె ఉన్న ప్రజానాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అన్నారు.

# రాష్ట్రస్థాయి కౌశల్ ప్రతిభా పరీక్షకు ఎంపికైన విద్యార్థులు

**వింజమూరు మేజర్ న్యూస్** రాష్ట్రస్థాయి కౌశల్ ప్రతిభాపరీక్షకు వింజమూరు మండలం గుండెమడుగుల ఉన్నత పాఠశాల కు చెందిన కె శ్రీ సాయి తన్మై ఏ సాయి తేజ షణ్ముఖ ప్రియా సిహెచ్ లాస్య లు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు భారత ప్రభుత్వం 2023 సంవత్సరానికి సంబంధించిన కౌశల్ ప్రతిభ పరీక్ష గత నెల 20వ తేదీన జిల్లాస్థాయిలో జరిగిన పరీక్ష లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు అలాగే ఇటీవల జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి పోటీలలో ప్రథమ స్థానం అదేవిధంగా దుత్తలూరు సీడ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో నాలుగవ స్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అన్నింటిలోకెల్లా తిరుగులేని విజయాలను సాధిస్తూ విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్న పాఠశాలగా నిలిచిందని తెలిపారు నూతన సంవత్సరంలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తారని ఆకాంక్షించారు అనంతరం ఆ విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో కె రాము శివ కోటారెడ్డి ఎం మాల్యాద్రి ఎం కోటేశ్వరరావు అంకిరెడ్డి సహచర ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



**ఉదయగిరిమేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట త్మకంగా రెండోవిడత ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో డీ.ఈశ్వరమ్మ పేర్కొన్నారు.ఆమె మంగళవారం మండలంలోని వెంగళరావునగర్ గ్రామ సచివాలయ పరిధిలో సర్పంచ్ ఎం.తిరుపతి అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈవైద్యశిబిరంలో 252మంది రోగులను వైద్యనిపుణులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆరోగ్యమే ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష సేవలతో పేద ప్రజలకు ఇంటింటా వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంద్వారా వైద్యసేవలు అందించడం గ్రామీణ ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి వినీత, ఈవోపీఆర్డీ మల్లిఖార్జున, ఆరోగ్య బోధకులు వెంకటసుబ్బయ్య, పం చాయితీ, రెవెన్యూ కార్యదర్శులు అమర్నాద్ రెడ్డి , వెంకటేశ్వర్లు, గండిపాళెం సర్పంచ్ గొల్లపల్లె. కల్పన, సచివాలయ కన్వీనర్ షేక్.బాష, నాయకులు మహ్మద్ ఖాజా, ఆర్. తిరుపతి, తది తరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం ఆందోళన



**ఉదయగిరి మేజర్ న్యూస్.** పట్టణంలోని దేవలాలగడ్డ ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట తాగునీటి కోసం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ తమ ప్రాంతానికి గత 15 రోజులుగా తాగునీరు సరఫరా లే కపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. షబ్బీర్ కాలనీలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుకు నీరు సరఫరా చేసే పైపులైన్ దెబ్బతినడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. పైపులైన్ దెబ్బతిని పక్షం రోజులు దాటినా అధికారులు పట్టించ కోవడంలేదన్నారు. తాగునీటి కోసం పనులు సైతం వదులుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా అధికార లు స్పందించి పైపులైన్కు మరమ్మత్తులు చేపట్టి తాగునీటి కష్టాలు తీర్చాలని వారు కోరారు.

## జిల్లా వైసిపి ఎస్టీ సెల్ కార్యదర్శిగా అల్లూరు వాణి

**వింజమూరు మేజర్ న్యూస్** జిల్లా వైసీపీ ఎస్టీ సెల్ కార్యదర్శిగా వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబి కేఆర్ ఎస్టి కాలనీకి చెందిన అల్లూరు వాణి ఎంపికైనట్లు మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాస రెడ్డి తెలిపారు తన నియామకం పట్ల తన నియామకం పట్ల ఆమె ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని తన సహచర నాయకులతో కలిసి పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేసింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలలో పార్టీ కోసం పనిచేసిన వారికి చము చిత స్థానం కల్పిస్తారని అని ఎందుకు నిదర్శనంగా తన నియామకమేనని తెలిపారు ఒక సామాన్య వ్యక్తిగా ఉన్న నన్ను వింజమూరు వైసిపి నేతలు పార్టీ బలోపేత విషయంలో తనను ప్రోత్సహిస్తూ ప్రతి కార్యక్రమానికి ఆహ్వానిస్తూ తగిన విధంగా సలహాలు సూచనలు ఇస్తున్నారని పార్టీలో తనకు గుర్తింపు కల్పించేందుకు నియోజకవర్గ ఇన్చార్జికి తన పేరును సూచించి జిల్లా స్థాయిలో అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు

# అధికారంలోకి వస్తున్నాం.



మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

**ముత్తుకూరు, జనవరి 2 (మేజర్ న్యూస్)** జరగనున్న శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారంలోకి రాబోతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం దమ్మాయిపాలెం గ్రామపంచాయతీలో బాబు ష్యూరిటి, భవిష్యత్తు కు గారి కార్యక్రమాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి నిర్వహించారు. స్థానిక నాయకులు పడాల నరసారెడ్డి నాయకత్వాన ఈ కార్యక్రమం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, పార్టీ జనరల్ సెక్రెటరీ నీలం మల్లికార్జున యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ఈపూరుమునిరెడ్డి , మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అలిముత్తు, పార్టీ సీనియర్ నాయకులు రమేష్ కుమార్, పార్టీ కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు. మాజీ మంత్రి సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్యాకేజీ ఇచ్చే విషయంలో కొన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని విషయంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. మిగిలిన వారందరికీ ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ఫక్రుద్దీన్ బాబా గంధ మహోత్సవం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పురాతన దర్గా హాజరత్ సయ్యద్ ఫక్రుద్దీన్ షావలి ఉరఫ్ ఫక్రుద్దీన్ బాబా వారి గంధమహోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్ద దర్గా సజ్జాద నషీన్ ఎస్ జి ఎన్ హాఫీస్ పాషా గంధమును సుగంధ ద్రవ్యాలు అత్తరు పన్నీరులతో కలిపి గంధ కలశమును దర్గా సజ్జద సయ్యద్ ఆరిఫ్ హుస్సేన్ తనయుడు ఆదిల్ హుస్సేన్ తలపై ఉంచి మేళ తాళాలతో ఫకీర్ల జరబులతో బాణాసంచా కాలుస్తూ భక్తి కీర్తనల నడుమ స్థానిక ఖాజా నాయబ్ రసూల్ పెద్ద దర్గాకు చేర్చి అక్కడ హజ్రత్ వారి సమాధులకి గంధ లేపనం చేసి ఫాతిహా చదివారు తదుపరి అక్కడినుండి ఊరేగింపుగా గంధం ఫక్రుద్దీన్ బాబా దర్గాకు చేర్చి స్వామి వారి సమాధికి గంధ లేపనం చేసీ సమాధిపై చద్దర్లు పూల దుప్పట్లు కప్పి ప్రత్యేక సలాములు పాడి ఫాతిహా చదివి దువా చేశారు అనంతరం భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెట్టారు గంధ మహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు ఈ గంధ మహోత్సవ కార్యక్రమంలో దర్గా పూజారులు సయ్యద్ మహబూబ్ బాషా, సయ్యద్ జావీద్ హుస్సేన్, నా తీయ గాయకులు షేక్ సంధాని భాష, భక్తులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వెలగపల్లి,ఆర్డీవో కిరణ్ కుమార్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అబ్దుల్ రెహమాన్.

**చిట్టమూరు మేజర్ న్యూస్** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాదరావు,ఆర్డీవో కిరణ్ కుమార్ లకు తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం గూడూరులో కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి,పూలమాలలు, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. 2024వ సంవత్సరంలో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.రెహమాన్ తో పాటు వైకాపా సీనియర్ నాయకులు కట్టుబోయిన జయచంద్రయ్య శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.




# అవమానాలకు గురి చేస్తున్నారని డాక్టర్ మాశిలామణి ఆవేదన

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని ప్రముఖ వైద్య నిపుణులు విశ్రాంత డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కే మాశిలామణి కొంతమంది అవమానాల గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో నేను 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ వైద్యునిగా అనేక మండలాలలో వైద్య సేవలు అందించి అప్పట్లో ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాన్ని నిర్దేశించిన నూరు శాతం లక్ష్యాన్ని సాధించానాని తన సేవలకు జిల్లా రాష్ట్ర స్థాయిలో ఎన్నో ప్రతిభా అవార్డులను ముఖ్యమంత్రి మంత్రులు కలెక్టర్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చే అందుకోవడం జరిగిందన్నారు నేను జిల్లా వైద్యాధికారిగా పనిచేసి రిటైర్మెంట్ అయిన తర్వాత వింజమూరులో నివాసాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఒక వైద్యశాలను కూడా ఏర్పాటు చేశానన్నారు అనేకమందికి తక్కువ ఫీజుతో నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నప్పటికీ ఇటీవల మండల పరిషత్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం హిందూ నగర్లో చేపట్టిన సమయంలో నేను నిర్మించుకున్న ఇంటి వరకు రోడ్డు వేయకుండా ముందున్న రెండు నెలల వరకు వేసి వదిలేశారు అన్నారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఎస్పీ కి కూడా వివక్ష చూపుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు అలాగే నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి దృష్టికి కూడా తనకు జరిగిన అవమానాన్ని తీసుకెళ్లారన్నారు ఎవరు కూడా తనకు న్యాయం చేయలేదని దాంతో డిసెంబర్ 31న నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపేందుకు హిందూ నగర్ కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే జీర్ణించుకోలేని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు నల్ల ఆయిలు సిమెంటు పాలు కలిపి తమ కుటుంబ సభ్యులు ఉన్న ఫోటో పై పోసి మరింతగా అవమానించారన్నారు ఇస్ జరిగిన సంఘటనల ఆలోచిస్తే మా కుటుంబానికి ప్రాణ కానీ ఉందని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు సదరు విషయంపై వింజమూరు ఎస్సై కు కావలి డిఎస్పి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు ఇకనైనా ఉన్నతాధికారుల స్పందించి విచారణ జరిపించి గుర్తు తెలియని వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు నా కుటుంబ సభ్యులకు ప్రాణ రక్షణ కల్పించాలని ఫిర్యాదు లో కోరినట్లు ఆయన తెలిపారు.

## ఎస్సైకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నేతలు



అనుమసముద్రంపేట ఏఎస్ పేట మండల ఎస్ ఐ పి.నరేష్,ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన మండల వైఎస్ఆర్సిపి నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏఎస్ పేట మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష, ఎస్సై పి నరేష్ ను శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అనుమసముద్రం ఉప సర్పంచ్ షేక్.షేరాజ్ అలీ, షేక్. షౌకత్ అలీ, కొల్ల వెంకటేశ్వర్లు, షేక్.ఇలియాజ్, తదితరులు ఎస్సై నరేష్, కు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే ఏఎస్ పేట మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి జడ్ పి టీ సి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ లో దంపతులను మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష కలసి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి బొకేలను అందజేసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## అదాని ఫౌండేషన్ చే భద్రత వారోత్సవాలు



**గూడూరు, మేజర్ న్యూస్** అదాని ఫౌండేషన్ మరియు అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ సంయుక్తముగా రోడ్ భద్రత దినోత్సవం జరుపుకున్నారు. గుమ్మళ్లదిబ్బ మరియు తమ్మినపట్నం గ్రామాలు, మండలంలో పొదుపు సభ్యులు, మహిళా గ్రూప్ సభ్యులు, యువత మరియు గ్రామ సభ్యులు కలిసి ఈ రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు.ర్యాలీ, స్లొగన్స్, వ్యక్తుల అభిప్రాయం తెలియ చేయడం జరిగింది. సుమారు 130 సభ్యులు పాల్గొన్నారు. గ్రామాలలోని యువత, స్త్రీలు, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యముగా రోడ్ భద్రత లేకపోతే ఆక్సిడెంట్స్, జరుగు నష్టాల గురించి వారికి తెలియపరిచారు. డాక్టర్ రమేష్ బాబు, షేక్ షాహుల్ హమీద్, కే రమేష్ బాబు, పామాంజి మురళీ, వనజ, గోవిందమ్మ, గీతరాణి ఇతరులు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డి రాధాకృష్ణా రెడ్డి భౌతిక కాయానికి నివళులు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట మండలం రామారెడ్డి కండ్రిగ గ్రామానికి చెందిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వేనాటి నారాయణరెడ్డి మామగారు చెన్నారెడ్డి రాధాకృష్ణారెడ్డి నేటి ఉదయం మరణించారు. విషయం తెలిసిన వెంటనే స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య వాళ్ళ స్వగృహానికి చేరుకుని వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.
అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెంట ఏ.యం.సి. చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, కామిరెడ్డి రాజారెడ్డి,చిరంజీవి రెడ్డి, రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూపయ్య, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



## - జిల్లా కలెక్టర్ హరినారాయన్

నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి అక్టోబర్ 27 నుంచి డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఈఆర్వోలు, ఏఈఆర్ఓలతో 2024 ఓటర్ల జాబితా తయారీపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఫోటో మార్పులు, వివరాల తప్పులను సక్రమంగా సరి చేయాలన్నారు. ఎన్నికల అధికారులందరూ తమ పరిధిలోని సెక్టర్ ఆఫీసర్లతో కలిసి ప్రతి పోలింగ్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లోని రాంపులు, తాగునీటి వసతి, విద్యుత్, మరుగుదొడ్లు మొదలైన కనీస సౌకర్యాల వివరాలను ఈఆర్వో యాప్ లో నమోదు చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఒకే ఫార్మేట్లో పోలింగ్ కేంద్రాల నెంబర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల నెంబర్లను ముద్రించాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకుని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అందరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని చెప్పారు. ఓటరు జాబితా తయారీకి సంబంధించి పెండింగ్ లో ఉన్న అన్ని దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలన్నారు.

# ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన సౌకర్యాలు, పార్కింగ్ వసతులు కల్పించాలి



## - నగర ఎమ్మెల్యే అనిల్.

నెల్లూరు మేజర్ న్యూస్: నెల్లూరు నగరంలోని పెద్దల పండుగకు సంబంధించి బోడిగాడితోటలో, మైపాడు గేటు సెంటర్ లో జరుగు తెప్పోత్సవం, అలాగే నగరంలోని రంగనాయకులపేట తిక్కన పార్కు వద్ద పెన్నా నదిలో జరుగు గొబ్బెమ్మల పండుగకు సంబంధించిన ఏర్పాట్లను నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ అవసరమైన సౌకర్యాలు, పార్కింగ్ వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు ఓబిలి రవిచంద్ర, షేక్ అస్మ, గుంజి జయలక్ష్మి, ఏ.పి. ఆగ్రో డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, శ్రీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు పోలంరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్‌కు బాబు ష్యూరిటీ

## - ప్రజలందరి ఆధరణతో రానున్న ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేయబోతున్నాం

## - ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలి- మాజీ మంత్రి నారాయణ.

నెల్లూరు మేజర్ న్యూస్: నెల్లూరులోని మాజీ మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయా డివిజన్ల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి మాజీ మంత్రి నారాయణ డివిజన్‌స్థాయి నాయకులకు పలు సూచనలు చేశారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ, క్షేత్రస్థాయిలో ఓటర్ల వెరిఫికేషన్, రానున్న ఎన్నికల్లో చేపట్టాల్సిన విధివిధానాలపై క్షుణ్ణంగా చర్చించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు నారా చంద్రబాబు గ్యారెంటీ అని చెప్పారు. ప్రజలందరి ఆధరణతో ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ తిరుగులేని విజయం సాధించి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారన్నారు. ఇందుకు ప్రతికార్యకర్త తమవంతుగా శక్తివంచన లేకుండా పని చేసి టీడీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రగతి సాధ్యమవుతుందన్నారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం



ద్వారా ప్రజల్లోకి వెళుతుంటే విశేష స్పందన వస్తుందన్నారు. దీన్నిబట్టి చూస్తే నియంతృత్వపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఏపాటిదో అర్థమవుతుందని తెలిపారు. జగన్ అవగాహనరాహిత్యంతో రాష్ట్రాన్ని దౌర్భాగ్యస్థితిలోకి నెట్టారని, ప్రజలను అష్టకష్టాలు పెడుతున్న వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలే ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికారత యాత్ర విజయవంతం చేయండి.

## పార్టీ శ్రేణులకు మంత్రి కాకాణి పిలుపు.



ముత్తుకూరు జనవరి 2 (మేజర్ న్యూస్) ఈనెల ఆరవ తేదీన సామాజిక సాధికారత బస్సు యాత్ర ముత్తుకూరు మండల కేంద్రంలో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం విజయవంతం చేసే ప్రక్రియపై అన్ని గ్రామాల నాయకులతో మంత్రి సమీక్ష సమావేశం జరిపారు. మండల పార్టీ అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో సమావేశం జరిపారు. మండల ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచులు పెంచల ప్రతాప్ ముదిరాజ్,భక్తాని కనకయ్య, ఆలపాక శ్రీనివాసులు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోచారెడ్డి చెంగారెడ్డి, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో బస్టాండ్ సెంటర్ నందు సభ జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఆరో తేదీన సాయంత్రం 6 గంటలకు జరిగే సభకు పెద్ద ఎత్తున జనం తరలి రావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలనలో సామాజిక న్యాయం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు శుభాకాంక్షల వెల్లువ.



చిట్టమూరు (మేజర్ న్యూస్):నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యకు వైసిపి నేతలు జలదంకి మదన్ మోహన్ రెడ్డి, తంబిరెడ్డి సురేష్ రెడ్డి లు శుభాకాంక్షలు తెలియజేశారు.నెల్లూరు లోని ఎమ్మెల్యే సంజీవయ్య నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్న వారు ఎమ్మెల్యే సంజీవయ్యకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.2024వ సంవత్సరంలో అంతా మంచి జరగాలని,ఎమ్మెల్యే సంజీవయ్య ఆశయం నెరవేరాలని ఆకాంక్షించారు.